
# ఇప్పుడున్నది గాడ్సే కాంగ్రెస్

- పారాచ్యూట్లకే 50 టికెట్లు ఇచ్చారు
- పార్టీ సభ్యత్వం లేని వారికీ టికెట్లు
- పద్మశాలీలకు ఒక్క టికెటూ ఇవ్వలేదు
- రేవంత్ రెడ్డిది ఫ్యూడల్ మనస్తత్వం
- పార్టీని టీడీపీ కాంగ్రెస్‌గా మార్చారు
- 'నమస్తే తెలంగాణ'తో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌రావు



నమస్తే తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): ప్రస్తుతం ఉన్నది గాంధీ కాంగ్రెస్ కాదని, గాడ్సే కాంగ్రెస్ అని ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలకు తీవ్ర అన్యా యం చేసిందని, 9 శాతానికి పైగా ఉన్నా ఒక్క సీటు కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల గురించి గొప్పగా మాట్లాడే రాహుల్‌గాంధీ.. రాష్ట్రంలో బీసీలకు ఎన్ని సీట్లు ఇచ్చారో, అందులో ఎన్ని పాతబస్తీలో ఇచ్చారో ఆలోచించాలని చురక అంటించారు. బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జగదీశ్వర్‌ను 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో పనిచేసిన వారికి కాకుండా 50 మంది పారాచ్యూట్ నేతలకు టికెట్లు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల మంది కాంగ్రెస్ కార్యకర్తలు పదేండ్ల పాటు కష్టపడ్డారని, కానీ వారికెవ్వరికీ టికెట్లు దక్కలేదని వెల్లడించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టు టీడీపీ, ఇతర పార్టీల నుంచి వచ్చి చేరి పార్టీని టీడీపీ కాంగ్రెస్‌గా మార్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఫ్యూడల్ లీడర్‌లా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుతం ఆ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నడుస్తున్నదని వివరించారు. పార్టీని రేవంత్ రెడ్డి టీడీపీ కాంగ్రెస్‌లా తయారు చేశారని, టికెట్లు ఇవ్వడంలో ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఎక్కడా అమలు చేయలేదని అన్నారు. మైనంపల్లి, ఉత్తమ్, కోమటిరెడ్డి కుటుంబాలకు రెండు చొప్పున టికెట్లు ఇచ్చారని, పార్టీ సభ్యత్వం లేని వారికీ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. పాలకుర్తి, నారాయణపేట నియోజకవర్గాల్లో వారి కుటుంబ సభ్యులకే టికెట్లు ఇచ్చారని తెలిపారు.

**అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి**

'2001 నుంచి 2006 వరకు రామ్ విలాస్‌పాశ్వాన్ పార్టీకి తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా పనిచేశాను. ఆ సమయంలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నా. తెలంగాణ రావటంలో కేసీఆర్‌ది కీలక పాత్ర. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో పనులు చేశారు. యాదగిరిగుట్ట దేవాలయం, 24 గంటల విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతులకు అండగా నిలిచారు. శాంతి భద్రతలు అదుపులో ఉండటంతో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రజలందరు ప్రశాంతంగా ఉన్నారు. హైదరాబాద్‌ను మంత్రి కేటీఆర్ ఐటీ హబ్‌గా మార్చారు. గతంలో నీటిపారుదలశాఖ మంత్రిగా హరీశ్ రావు అహర్నిశలు శ్రమించారు. జిల్లాకో మెడికల్ కాలేజీ, హైదరాబాద్ నలువైపులా 4 సూపర్ స్పెషాలిటీ దవాఖానలను నిర్మిస్తున్నారు' అని జగదీశ్వర్‌రావు వెల్లడించారు.

**తెలంగాణకు కేసీఆర్ అవసరం**

'రాష్ట్రానికి కేసీఆర్ అవసరం. మనం అందరం తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రస్తుతం గ్రామాల్లో సంక్షేమ పథకాలను అమలు చేయటం ద్వారా వారు ఖర్చు పెట్టే సామర్థ్యం పెరుగుతున్నది. దీని ద్వారా డబ్బు సర్క్యులేట్ అవుతున్నది. రాష్ట్ర ఆర్థిక శక్తి బలోపేతం అవుతున్నది. సీఎం కేసీఆర్ రైతులు, మహిళలు, విద్యార్థులు, వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టారు' అని జగదీశ్వర్‌రావు పేర్కొన్నారు.

# గెలుపు కాదోయ్.. హోదా చాలోయ్!

- ఓటమి తెలిసీ బరిలోకి అభ్యర్థులు
- 'కంటెస్టెడ్ ఎమ్మెల్యే' ట్యాగ్ కోసం పాకులాట
- బరిలో వేలాదిమంది స్వతంత్రులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 15 ( నమస్తే తెలంగాణ ): ఎన్నికల క్షేత్రంలోకి దిగామంటే చివరి క్షణం వరకు విజయం కోసం పోరాడతారు. ప్రత్యర్థి ఎత్తులను చిత్తుచూస్తూ ముందుకు సాగుతుంటారు. ఓటర్ల మనసులు గెలుచుకునేందుకు పడరాని పాట్లు పడుతుంటారు. ఎన్నికల వేళ సాధారణంగా కనిపించే సీన్ ఇది. కొందరుంటారు.. వారికి గెలుపుతో పనిలేదు. నామినేషన్ వేశామా.. పోటీ చేశామా.. అంతవరకే. అంతమాత్రాన గెలుపు కోసం శ్రమించరా? అంటే కష్టపడతారు. గెలుపు దైవాధీనం. ఓడిపోయినా హ్యాపీనే. దీనివెనక ఓ పెద్ద కథే ఉంది. దాని పేరే 'కంటెస్టెడ్ ఎమ్మెల్యే'. అవును! ఓటమి వీరిని బాధించదు. వీరి తాపత్రయమంతా 'కంటెస్టెడ్ ఎమ్మెల్యే' ట్యాగ్ కోసమే. ఈ ఒక్క కారణంతో ఈసారి ఎన్నికల బరిలో దిగిన వారి సంఖ్య అమాంతం పెరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో 20కి పైగా నామినేషన్లు దాఖలైతే, మరికొన్ని నియోజకవర్గాల్లో 40కిపైగా వచ్చాయి. వీరిలో అత్యధికులు ట్యాగ్ కోసం తాపత్రయ పడేవారే ఉండడం విశేషం. ఈ నెల 10తో రాష్ట్రంలో నామినేషన్ల గడువు ముగిసింది. దాదాపు 3,800 నామినేషన్లు దాఖలయ్యాయి. 2018 ఎన్నికల్లో 2,844 నామినేషన్లు దాఖలు కాగా ఈసారి అంతకు మించి రావడం గమనార్హం.

**గెలుపు కాదు.. ట్యాగ్ కావాలి**

ఈసారి ఎన్నికల బరిలోకి ఆటో డ్రైవర్ల నుంచి ఉద్యోగుల వరకు చాలామంది ఎన్నికల రణరంగంలోకి దూకారు. గెలుపు కోసమా? అంటే కాదు. గెలవమని తెలిసీ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నది కంటెస్టెడ్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకోవాలనే. ఇదేమాటను 'గ్రేటర్'లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న ఓ ఆటోడ్రైవర్ తెలిపారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు మినహా మిగతా వారందరూ పోటీ చేస్తున్నది ఇందుకోసమే. కంటెస్టెడ్ ఎమ్మెల్యే ట్యాగ్‌తో ప్రజల్లో పబ్లిసిటీ పెరిగి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చున్నది ఇంకొందరి మాట. గ్రేటర్ హైదరాబాద్‌లో 436 మంది బరిలో ఉండగా వారిలో 24 మంది మినహా మిగతా వారందరూ ఈ ట్యాగ్ కోసమే బరిలోకి దిగడం విశేషం.

# డిసెంబర్ 29 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : సికింద్రాబాద్ ఏవోసీ సెంటర్‌లోని థాపర్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని డిసెంబర్ 29 నుంచి 2024 మార్చి 10 వరకు నిర్వహిస్తున్నట్టు డిఫెన్స్ విభాగం అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ జీడీ, అగ్నివీర్ టెక్, అగ్నివీర్ అడ్మిన్/అసిస్టెంట్/ఎస్‌కేటీ/ ట్రేడ్స్‌మెన్స్ కోసం దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల వయసు17 ఏండ్ల నుంచి 21 ఏండ్లలోపు ఉండాలని పేర్కొన్నారు. సందేహాలుంటే tuskercrc-2021@gov.inకు మెయిల్ చేయాలని, వివరాలకు www.joinindianarmy.nic.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# అరుణాచలంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

## 25న మూడు ప్రాంతాల నుంచి ఏర్పాటు




హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : అరుణాచలంను దర్శించుకొనే భక్తులకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. హైదరాబాద్ నుంచి తమిళనాడులోని అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ఈ నెల 25 నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, బీహెచ్ఈఎల్, ఈసీఐఎల్ నుంచి అరుణాచలంకు బయలుదేరిన బస్సులు.. అదేరోజు సాయంత్రం తిరుగుపయనమవుతాయని వివరించారు. ఒక్కో సీటుకు రూ.3,690 టికెట్ చార్జీ చెల్లించాలని పేర్కొన్నారు. టీఎస్ఆర్టీసీ కౌంటర్లలో లేదా సంస్థ వెబ్ సైట్‌లో టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9959226257, 9959224911, 040-69440000, 040-23450033 నంబర్లను సంప్రదించాలని కోరారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | Rao was shown as A-3 | | | |
| | | 7)FIR No:79/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged) | U/s.147,148, 382,324 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. K.Tarakarama Rao shown as A-3 | | | |
| 9 | 31-HUZURABAD | KAUSHIK REDDY PADI | 1) STC No. 7028/2022, 28-Judical Magistrate Court No. VI, Madurai Tamil Nadu State STC No. 0007028/2022 | U/Sec.499 &500 of IPC U/s.200 CRPC Defamation | -Nil- | -Nil- |
| | | | 2) 327/2020 of Police Station- Huzurabad (Town) Karimnagar District 1st Addl.Jr.1st Class Magistrate Huzurabad, Karimnagar District | U/Sec 186,188,506 of IPC,3EDA Obstruction of Public Servant | | |
| | | | 3)FIR No: 72/2017 of PS Ellandakunta, Karimnagar Dirict 2ndAddl. Court, Huzurabad Karimngar District | U/Sec.506, 507 of IPC Threatening | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | 4)FIR No.511/2017 of Police Station Subedari, Hanmakonda Dist. 3rd Addl.JFCM, Hanmakonda District | U/sec.447, 427 of IPC Tresspass, causing Damage | | |
| 10 | 33-SIDDIPET | THANNEERU HARISH RAO | 1)FIR No:81/2011, Police Station: CCS Hyderabad (No Charge sheet filed/Not Charged) | U/s.147,148,382,149 of IPC On 10.03.2011 at 19.50 hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Programme at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. T.Harisha Rao shown as A-4. | 1)CC. No.682/2012 IInd Metropolitan Magistrate for Railways at Secunderabad orders dated: 01.07.2013 | U/s.147 of Railway Act Tresspassed into Railway Premises Honourable court imposed fine of Rs.500/- paid the same |
| | | | 2)FIR No:80/2011, Police Station: CCS Hyderabad (No Chargesheet filed/Not Charged) | U/s.147,148,382,149 of IPC On 10.03.2011 at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera(Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, T.Harish Rao | 2)CC. No.684/2012 IInd Metropolitan Magistrate for Railways at Secunderabad orders dated: 01.07.2013 | U/s 147 of Railway Act. Tresspassed into Railway Premises Honourable Court imposed fine of Rs. 500/- pad the same |